క్లుప్తంగా

ఆకట్టుకున్న రంగ్‌మంచ్ వేడుకలు



వేడుకల్లో పాఠశాల చైర్మన్ నవనీత

మల్లాపూర్: నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో 'రంగ్ మంచ్' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నవనీతరావు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను చేరుకోవాలని, కొత్త ఆలోచనలతో ముందుకుసాగాలన్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ సుమామీనన్, అనూష, కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

భక్తులతో ఆలయాలు కిటకిట



భక్తులతో సహస్రలింగేశ్వర స్వామి ఆలయం.

కాప్రా: కొత్త సంవత్సరం సందర్భంగా బుధవారం కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్‌లలో ఆలయాలు కిటకిటలాడాయి. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని కమలానగర్ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం, కుషాయిగూడ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ ఆశలు, ఆశయాలు ఈ నూతన సంవత్సరంలో నెరవేరాలని ప్రత్యేక పూజలు చేశారు.

తల్వార్‌తో వాట్సాప్ స్టేటస్..

వ్యక్తిపై కేసు నమోదు

ఉప్పల్: ఓ వ్యక్తి సరదా కోసం పెట్టుకున్న వాట్సాప్ స్టేటస్ అతడి పాలిట శాపమైంది. ఎస్సై మధు తెలిపిన ప్రకారం.. రామంతాపూర్ బాలకృష్ణానగర్ ప్రాంతానికి చెందిన నాగేశ్వర్‌రావు(48) గాంధీ ఆసుపత్రిలో వార్డుబాయ్‌గా పనిచేస్తుంటాడు. సరదా కోసం తల్వార్ పట్టుకుని అదే ఫోటోను వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నాడు. ఇది గమనించిన ఎస్‌ఓటీ పోలీసులు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. తల్వార్ ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన మల్లారెడ్డి

మేడ్చల్: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. కేటీఆర్ నివాసానికి వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, మున్సిపాలిటీల నాయకులు, కౌన్సిలర్లు, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంటికి వెళ్లి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు.

నాలా పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

అధికారుల నిర్లక్ష్యమని స్థానికుల ఆరోపణ

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ వివిధ డివిజన్లలో జరుగుతున్న నాలా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు కాంట్రాక్టర్లు తిలోదకాలు ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన అభివృద్ధి పనులు పూర్తి కాకముందే శిథిలావస్థకు చేరుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పొంగుతున్న నాలా..

శ్రీనగర్ కాలనీలో కొన్నేళ్లుగా ఎదురవుతున్న వరద నీటి కాలువ నిత్యం పొంగుతూ.. తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తుండేది. స్థానికులు అనేకసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. సమస్య తెలుసుకునేందుకు అధికారులకు ఏడాది పట్టింది. ఎట్టకేలకు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి చొరవతో నాలా నిర్మాణ పనులను 2 నెలల క్రితం ప్రారంభించారు.

రూ.20 లక్షలతో పనులు ప్రారంభం..

జీహెచ్ఎంసీలో నిధుల కొరతతో సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ నిధులతో దాదాపు రూ. 20 లక్షల అంచనా వ్యయంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. అప్పటి నుంచి కాంట్రాక్టర్‌పై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పనులు ఒక్క అడుగు ముందుకు, రెండడుగుల వెనక్కి అన్న చందంగా నత్త నడకన సాగుతున్నాయి. అనేక ఫిర్యాదులతో అధికారులు, స్థానికుల నుంచి ఒత్తిడి రావడంతో కాంట్రాక్టర్ పనులను నామమాత్రంగా చేపట్టి నాణ్యతకు తిలోదకాలిచ్చి కాంట్రాక్టర్ మమ అనిపించేశాడు.

కుచించిన విస్తరణ..

నాలుగు ఫీట్ల విస్తరణతో 120 మీటర్లు నిర్మించాల్సి ఉండగా.. అక్కడక్కడ కేవలం ఒక ఫీటుకే పరిమితమై, మరికొన్ని చోట్ల పాత నాలానే కొనసాగిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పర్యవేక్షణ కరువు..

అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కయ్యారేమోనని పలువురు అనుమానిస్తున్నారు. వారి నిర్లక్ష్యంతో జిల్లా కలెక్టర్ నిధులు నాలా పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఉప్పల్ శ్రీనగర్ కాలనీలో కుచించుకుపోయిన నాలా నిర్మాణం

ఫిర్యాదులు వచ్చాయి

పనుల్లో నాణ్యత లోపం ఉందని కాంట్రాక్టర్‌పై ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే అతడికి నోటీసులు అందజేశాం. పనులను నిబంధనల ప్రకారం జరిగేలా చర్యలు తీసుకుంటాం. లేదంటే కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు ఉంటాయి.

– ఏఈ మౌనిక

మహాత్ముడి ఆశయసాధనకు కృషి చేయాలి

ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ : భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్‌లో మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. బుధవారం వారు మాట్లాడుతూ.. మహాత్ముడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సత్యం, శాంతి, అహింసా మార్గంలో యువత నడవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్. ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, భారత యువజన సంఘం నేతలు మేకల శివారెడ్డి, నరసింహారెడ్డి, అర్జున్, కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, సాయిజెనోఖర్, గంధం నాగేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, బజార్ అర్జున్‌గౌడ్, చల్ల రాజిరెడ్డి, నారాయణ, జగన్నాథ్‌గౌడ్, అంజయ్య, మహంకాళి లక్ష్మణ్ తదితరులున్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

యువతకు ఉపాధి అవకాశాలు

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో సెట్విన్ సెంటర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్‌తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సెంటర్‌లో అల్లికలు, కుట్టుమిషన్ శిక్షణ, బ్యూటిఫికేషన్ కోర్సు, కంప్యూటర్ శిక్షణ, ఎలక్ట్రానిక్ శిక్షణ లాంటి కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతీ యువకులతో పాటు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.



సెట్విన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

స్థానిక సమస్యలు పరిష్కరించండి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వెంకటసాయినగర్, వెంకటేశ్వరకాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో 100 కేవీ కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, సీసీరోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు సురేష్‌కుమార్, శివయ్య, నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు షూస్ అందజేస్తున్న మేయర్



శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

బోడుప్పల్: బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా 800 మంది విద్యార్థులకు సొంత నిధులతో షూస్ అందజేసినట్లు చెప్పారు. అనంతరం జరిగిన వేడుకల్లో మేయర్‌కు టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు శుభాకాంక్షలు చెప్పారు.

కేలండర్ల ఆవిష్కరణ

మల్లాపూర్: గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ 2025 సూర్యచంద్ర ఎంటర్‌ప్రైజెస్ కేలండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. పీజీ సుదర్శన్, శ్రీకాంత్‌రెడ్డి, రాజుగౌడ్, రాజేష్, సురేష్, మహేష్, నర్సింహ, సంపత్, మైథిల్, పవన్, హరి, యాసిన్, సాయి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ఉప్పరిగూడ, రాజానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కేలండర్‌ను మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ ఆవిష్కరించారు. ఉమేష్‌సింగ్, అమరేశ్వరరావు, గోపినాథ్, బలరామ్, నర్సింగరావు, బుచ్చిరాములు ఉన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకెళ్తాం

మల్లాపూర్: ఈ ఏడాది డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు పీజీ. సుదర్శన్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేడ్కర్ సంఘంలో కేక్‌కట్ చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్‌ప్రసాద్, మల్లాపూర్ అంబేడ్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి రఘువరన్, సంఘం ప్రతినిధులు నరసింహ, జితేందర్, బాలచందర్, బాబురావు, మహేష్, నరేష్, నర్సింగ్‌రావు, ప్రసాద్, సందీప్, సాయి, కీర్తన, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

అల్వాల్: వెంకటాపురంలోని ప్రేయర్ పవర్ చర్చి నుంచి నాగిరెడ్డిగూడెంలోని చర్చిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ రైతు సేవా సంఘం అధ్యక్షులు తోట దశమంత్‌రెడ్డి ఉచిత రవాణా బస్సు సౌకర్యం కల్పించారు. చర్చి స్టర్ శశి, సిస్టర్ ప్రేమ, సిస్టర్ స్టెల్లా, ఇందిరా, పద్మ, విమల, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



రామంతాపూర్ : అయ్యప్ప స్వామిని ఆరాధించిన స్వాములు బుధవారం మల్లేష్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమలకు స్వాములు భజన గీతాలతో తరలివెళ్లారు. స్వాములకు మేడ్చల్ జిల్లా బీజేపీ ఓబీసీ జనరల్ సెక్రటరీ రేవు నరసింహ పండ్లు, ఫలహారాలు అందజేశారు. సంతోష్‌గుప్తా, కృష్ణకుమార్, గణేష్‌యాదవ్, రమేష్, విజయ్, చిరంజీవి, సతీష్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ ఆర్‌కేనగర్‌లో ఘనంగా జరిగింది. దామోదర్ గురుస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




జ్యోతి వెలిగిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

సీఫెల్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

మల్కాజిగిరి: సీఫెల్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం కాలనీలోని సూచిక బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఆయనను సన్మానించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కృష్ణ, ఓంరాజ్, చంద్రకాంత్, భానుమతి, మాధవిరెడ్డి, వివేక్, జగన్‌మోహన్, బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీల సూచిక బోర్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



ఉప్పల్ యూత్ క్లబ్ అధ్యక్షుడిపై కేసు

ఉప్పల్: ఉప్పల్ భారత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు బజారు అర్జున్‌గౌడ్‌పై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ భారత్ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనా బజార్ అర్జున్‌గౌడ్ యూత్ క్లబ్ పేరిట వచ్చిన నిధులను సరైన లెక్కలు చూపకుండా నిధులు దుర్వినియోగం చేస్తున్నాడని, ఆరోపిస్తూ.. మేకల హనుమంత్‌రెడ్డి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దిష్టిబొమ్మ దహనం

మేడ్చల్: అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి తడిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దుర్వాసనపై చర్యలు తీసుకోండి





ఓల్డ్ మల్లాపూర్ డ్రైనేజీలో కలుస్తున్న పేడ నీరు ఇలా..

మల్లాపూర్: గత 4 రోజులుగా ఓల్డ్ మల్లాపూర్ గాంధీ విగ్రహం ఎదురుగా మ్యాన్‌హోల్స్ నుంచి గేదెల పేడ నీరు పొంగుతుండటంతో దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలో గేదెల పేడ నీరు కలిపే వారిపై జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రముఖులకు శుభాకాంక్షల వెల్లువ

బోడుప్పల్: బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ నేతలు నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, చీరాల నర్సింహ్మా, సుమన్‌నాయక్ పాల్గొన్నారు.

రామంతాపూర్ : మాజీ మంత్రి హరీష్‌రావును బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మల్లాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.

మల్లాపూర్: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆటో యూనియన్ నాయకుడు సీహెచ్. సాయికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, బొట్లు నరసింహ, లడ్డు శివ, బాలరాజ్ ఉన్నారు.

ఉప్పల్: రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. ప్రజలందరికీ శుభాకాంక్షలు చెప్పారు.



సీఎం రేవంత్‌రెడ్డితో స్థానిక నేతలు



మాజీ మంత్రి హరీష్‌రావుతో రాగిడి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కార్పొరేటర్ శాంతి



ఎమ్మెల్యేతో సాయికుమార్ తదితరులు



సీపీ సుధీర్‌బాబు, పోలీస్ అధికారులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బోడుప్పల్: సరస్వతీనగర్ కాలనీలోని ఎంకే టవర్స్ అపార్టుమెంట్ వాసులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఆనందోత్సవాల మధ్య కేక్‌కట్ చేసి పంచి పెట్టారు.

మల్కాజిగిరి: జైన్‌బాలాజీ గేటెడ్ కమ్యూనిటీ, రామకృష్ణ రెసిడెన్సీ తదితర ప్రాంతాల్లో ఆటపాటలతో చిన్నారులు సందడి చేశారు. ఆనంద్‌బాగ్‌లో ఆన్‌లైన్ మోసాలను కళ్లకు కట్టినట్లు ముగ్గుతో శైలజ ఆకట్టుకున్నారు.



ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేలా..



వేడుకల్లో ఎంకే టవర్స్ అపార్టుమెంట్ వాసులు



జైన్ బాలాజీ గేటెడ్ కమ్యూనిటీలో..

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 | 9912220571
9912225470 | 9505507657